# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 5, డిసెంబరు, 2014

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్డు నెం. 10 లో బంజారా భవన్, ఆదివాసీ భవన్‌లతో పాటు బాబు జగ్జీవన్‌రామ్ భవన్ కూడా నిర్మించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. మూడు భవన్‌లకు ఒక్కో ఎకరం చొప్పున మొత్తం మూడు ఎకరాలు, ఒక్కో భవనానికి రెండున్నర కోట్ల చొప్పున మొత్తం ఏడున్నర కోట్లు కేటాయిస్తూ ముఖ్యమంత్రి ఫైలుపై శుక్రవారం సంతకం చేశారు. ఈ నెల 11న వీటికి శంకుస్థాపన చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమాలకు ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులను, ఆయా సంఘాల ప్రతినిధులను ఆహ్వానించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్‌కు, సమన్వయ బాధ్యతలను ఎమ్మెల్సీ రాములు నాయక్‌కు అప్పగించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం